క్లుప్తంగా

గౌడ సంఘం మండల కార్యవర్గం


అధ్యక్షుడు స్వామి

లోకేశ్వరం: మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో ఆ సంఘం మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం మండలాధ్యక్షుడిగా ఎర్రోల్ల స్వామిగౌడ్, గౌరవ అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా బాలపవన్‌గౌడ్, కార్యదర్శిగా కైరి సాగర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా హరిగౌడ్, కోశాధికారిగా రామాగౌడ్, సలహాదారులుగా భూమాగౌడ్, నర్సాగౌడ్, నాగేష్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్యం


నృత్యం చేస్తున్న శ్రీతేజ

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే)లో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద శనివారం గ్రామానికే చెందిన పోతుగంటి శ్రీతేజ చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది. శ్రీతేజ గతంలో తిరుపతిలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచింది.

18 కిలోమీటర్లు నడిచి వచ్చి భక్తుల పూజలు


ఆలయం వద్ద గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని నర్సాపూర్(డబ్ల్యూ) గ్రామ భక్తులు శనివారం నిర్మల్‌లో నినందిగుండం దుర్గాదేవి ఆలయానికి పాదయాత్రగా వెళ్లారు. 250 మంది గ్రామస్తులు 18 కిలోమీటర్లు నడుచుకుంటూ ఆలయానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న సీఐ మల్లేశ్

బాసర: ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముధోల్ సీఐ మల్లేశ్ పేర్కొన్నారు. బాసరలో శనివారం గోదావరి నుంచి సరస్వతి అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గం పరిశీలించి మాట్లాడారు. గత ఆగస్టు నెలలో బాసరలో గోదావరి నది బ్యాక్ వాటర్‌తో దీక్ష లాడ్జ్, వద్దేపల్లి, హరిహర కాటేజీలు మునిగిపోయాయి. ఈసారి ముందు జాగ్రత్తగా ప్రజలను అప్రమత్తం చేశారు. ఎస్సై శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

బ్యాంకులో స్వర్ణోత్సవాలు

నిర్మల్‌టౌన్: దేశంలో గ్రామీణ బ్యాంకులు స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాకేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో శనివారం స్వర్ణోత్సవాల వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం నిర్వహించారు. స్వర్ణోత్సవాల సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు రూ.30 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎల్డీఎం రామ్ గోపాల్, సీనియర్ మేనేజర్లు అభినయ రెడ్డి, విలాస్, బ్యాంక్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన పాలకవర్గం


ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

దిలావర్‌పూర్: మండలంలోని శ్రీమాతాన్న పూర్ణపాపహరేశ్వరాలయ కమిటీ నూతన పాలకవర్గం శనివారం కొలువుదీరింది. ఆలయ ప్రాంగణంలో పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో పాలకవర్గ సభ్యులుగా నార్వాడి వెంకట్రావు పాటిల్, పట్కూరి సుధ, పులిండ్ల లింగన్న, అలూరి రమేశ్, పి.చిన్నభోజన్న, ఎస్.ప్రతిభాభారతి, సిందే అనురాధ, సభ్యులుగా ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఆలయ ప్రధాన అర్చకుడు పంచాక్షరీ ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా నార్వాడి వెంకట్రావు పాటిల్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన పాలకవర్గాన్ని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఘనంగా సన్మానించారు. దేవేందర్‌రెడ్డి, గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, సంభాజీ పటేల్, దత్తురాం పటేల్, తక్కల విద్యాసాగర్‌రెడ్డి, నర్సారెడ్డి, రమణ, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని సబ్‌స్టేషన్

- మాలేగాంలో పూర్తయిన నిర్మాణం
- సిబ్బంది లేరంటున్న అధికారులు
- ఇబ్బంది పడుతున్న రైతులు



మాలేగాంలోని విద్యుత్ సబ్‌స్టేషన్

కుభీర్: మండలంలోని మాలేగాంలో రూ.50లక్షలతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ (ఉప కేంద్రం) నాలుగు నెలల కిందట పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో మండలంలోని మూడు సబ్‌స్టేషన్లు(కుభీర్, పార్డి(బి), సోనారి)పై ఓవర్‌లోడ్ పడి.. ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లోని వ్యవసాయానికి, గృహావసరాలకు సరిపడా విద్యుత్ అందడం లేదు. ఆపరేటర్ల కొరత కారణంగానే మాలేగాం సబ్‌స్టేషన్‌ను ప్రారంభించడం లేదని అధికారులు పేర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం ఒక సబ్‌స్టేషన్‌లో ముగ్గురు ఆపరేటర్లు, ఒక వాచ్‌మెన్ ఉండి గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి. కానీ ప్రస్తుతం మండలంలోని ఒక్కో సబ్‌స్టేషన్‌లో ఇద్దరు సిబ్బంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు. మాలేగాం గ్రామంలోని కొత్త సబ్‌స్టేషన్ వినియోగంలోకి వస్తే మండలంలోని మిగతా సబ్‌స్టేషన్లపై భారం తగ్గి.. నాణ్యమైన విద్యుత్ అందే అవకాశం ఉంటుంది.

ఓవర్‌లోడ్ పడుతుందని ఆందోళన..

యాసంగిలో (మూడు నెలల కిందట) తమ పంటలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కావడం లేదని సోనారి సబ్‌స్టేషన్ వద్ద గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో మాలేగాం సబ్‌స్టేషన్ ప్రారంభించి ఇబ్బందులు తీరుస్తామని అధికారులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. కానీ ఇప్పటికీ మాలేగాం సబ్‌స్టేషన్ ప్రారంభించలేదని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు.

మండలంలో మూడు సబ్‌స్టేషన్లు..

కుభీర్ మండలంలో 42 గ్రామపంచాయతీలుండగా.. వాటికి సోనారి, పార్డి(బి), కుభీర్ గ్రామాల్లో మూడు 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్ల ద్వారా కరెంట్ సరఫరా చేస్తున్నారు. మండల ప్రజల విద్యుత్ ఇబ్బందులు తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల మండలంలోని పల్సి, దొడర్నా గ్రామాలకు మరో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేసింది. కుభీర్‌కు 132/11 విద్యుత్ కేంద్రం మంజూరవగా జామ్‌గాం గుట్ట వద్ద ప్రభుత్వం 10 ఎకరాలను కేటాయించారు.

కుభీర్‌లో ఒక్కరే లైన్‌మెన్..

10వేల జనాభా ఉన్న కుభీర్‌లో ఏఎల్ఎం(అసిస్టెంట్ లైన్‌మెన్), జెఎల్ఎం(జూనియర్ లైన్‌మెన్), లైన్ ఇన్‌స్పెక్టర్ లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం లైన్‌మెన్ ఒక్కరే పనిచేస్తున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం..

సిబ్బంది కొరత కారణంగానే మాలేగాం సబ్‌స్టేషన్ ప్రారంభించడం లేదని కుభీర్ ఏఈ ఆదిత్య పేర్కొన్నారు. మండల రైతుల సమస్యలను ఉన్నతాధికారులకు విన్నవించి సిబ్బందిని నియమించాలని కోరినట్లు తెలిపారు.

వైభవంగా దుర్గాదేవి ఉత్సవం

ఖానాపూర్: బీర్నందిలో కరెన్సీ అలంకరణలో అమ్మవారు


కుంటాలలో పూజలు చేస్తున్న మహిళలు


కడెం: లింగాపూర్‌లో భక్తుల పూజలు


తానూరు: దీక్ష తీసుకున్న యువకులు


జిల్లావ్యాప్తంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆరోరోజైన శనివారం అమ్మవారు లలితాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అన్నదానాలు నిర్వహిస్తున్నారు. నైవేద్యాలను సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఖానాపూర్ మండలం బీర్నంది గ్రామంలో దుర్గామాతను రూ.4లక్షల 50వేల నగదుతో అలంకరించారు. నిర్మల్‌లోని బాగులవాడ హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి 108 రకాల నైవేద్యాలను సమర్పించారు.
- సాక్షి నెట్‌వర్క్

రైతులకు పరిహారం అందేలా పోరాడుతా

- నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి


చామన్‌పెల్లి సమీపంలో తడిసిన కంకులు పరిశీలిస్తున్న మహేశ్వర్ రెడ్డి

లక్ష్మణచాంద: భారీవర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందేలా పోరాటం చేస్తానని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని చింతల్‌చాందలో శ్రీ వర సిద్ధి వినాయక ఆలయం వద్ద రూ.38 లక్షలతో నిర్మించే మండల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం చామన్‌పెల్లి, చింతల్‌చాంద గ్రామాల్లో వర్షాలకు తడిసిన మొక్కజొన్న కంకులను పరిశీలించారు. ఈసందర్భంగా బాధిత రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు చిన్నయ్య, నాయకులు సరికెల గంగన్న, అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రవీందర్ గౌడ్, రాజేశ్వర్, రాజు, బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

దిలావర్‌పూర్: మండలకేంద్రంలో రూ.16లక్షలతో చేపట్టే బీరప్ప ఆలయ నిర్మాణానికి శనివారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి భూమిపూజ చేశారు. నిర్మల్ నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో మాజీ జెడ్పీటీసీ తక్కల రమణారెడ్డి, నాయకులు గంగవ్వ ముత్యంరెడ్డి, జంగం వీరేశ్‌కుమార్, ధని నర్సయ్య, శ్రావణ్‌రెడ్డి, సాయినాథ్, రాజు, ముత్యం, గొల్ల కుర్మ సంఘ నాయకులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ సేవలు మరువలేనివి

నిర్మల్‌లోని బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఐకేరెడ్డి


భైంసాలోని మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఉద్యోగులు


దస్తురాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది


భారత స్వాతంత్రోద్యమం, తెలంగాణ రైతాంగ పోరాటం, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం బాపూజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భైంసా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేశ్‌కుమార్, ఉద్యోగులతో కలిసి బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక రమణ, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్


లక్ష్మణచాందలో..

ఎన్నికల నిర్వహణపై శిక్షణ


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఖానాపూర్: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనంలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్-2 అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఖానాపూర్, కడెం, పెంబి, దస్తూరాబాద్ మండలాల అధికారులకు ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో రత్నాకర్‌రావు, విద్యాశాఖ జిల్లా సమన్వయ అధికారి లింబాద్రి, ఎంఈవోలు సంధ్యారాణి, గంగాధర్, ట్రైనర్లు వినోద్, లక్ష్మారెడ్డి, రమేశ్, హరినాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

ఓటీపీలు అపరిచితులకు చెప్పొద్దు


పెంబి: అవగాహన కల్పిస్తున్న ఎస్సై హన్మాండ్లు

పెంబి: ఫోన్‌కు వచ్చే ఓటీపీలు, బ్యాంకు వివరాలు అపరిచితులకు చెప్పొద్దని ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. శనివారం పెంబిలోని దుర్గాదేవి మండపం వద్ద మహిళలకు సైబర్ మోసాలు, షీటీం సేవలు, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వేధింపులకు గురిచేస్తే ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నర్సాపూర్(జి): 'కమ్యూనిటీ బతుకమ్మ' కార్యక్రమంలో మండలకేంద్రంలోని బోయవాడ దుర్గామాత మండపం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలకు ఎస్సై గణేశ్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లల సంరక్షణలో తల్లుల పాత్ర, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, సైబర్ నేరాలు, ఫోన్‌లో అనవసర లింకులు ఓపెన్ చేయవద్దని వివరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంబురంగా బతుకమ్మ వేడుకలు


లక్ష్మణచాంద పీహెచ్‌సీ వద్ద వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. వైద్యురాలు ప్రత్యూష ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

బాసర: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. సూపర్‌వైజర్ సునంద, వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు బతుకమ్మ ఆడిపాడారు.

పీహెచ్‌సీలో బతుకమ్మ సంబరాలు

భైంసారూరల్: మండలంలోని మహాగాం పీహెచ్‌సీలో శనివారం ఆరోగ్య కార్యకర్తలు బతుకమ్మ ఆడిపాడారు. సిబ్బంది కోలాటం వేసి సందడి చేశారు.

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి పోచమ్మ మందిరం వద్ద అంగన్‌వాడీ సిబ్బంది బతుకమ్మ ఆడారు. అనంతరం గోదావరి నది వద్దకు తీసుకెళ్లి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కుభీర్: మండలకేంద్రంలోని ఇందిర క్రాంతి పథకం (ఐకేపీ)కార్యాలయంలో గ్రామాల ఎస్‌హెచ్‌జీ మహిళలు బతకమ్మ సంబరాలు నిర్వహించారు. ఏపీఎం లక్ష్మణ్, సీసీలు పరశురాం, అమోల్, దత్తాత్రి, సీఏలు మంజుల, సుజాత, శ్రీలక్ష్మీ ఉన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూరు వాసవి కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాళ్లు సాయిలు, గట్టుపల్లి శ్రీనివాస్, డైరెక్టర్లు జానకీరాం, కడార్ల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


భైంసారూరల్: మహాగాం పీహెచ్‌సీలో...


కుభీర్‌లో..


బాసరలో బతుకమ్మలతో వైద్య సిబ్బంది..


లోకేశ్వరం: పంచగుడి గోదావరి వద్ద..

బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు ప్రారంభం


సేవలు ప్రారంభిస్తున్న అధికారులు

పెంబి: మండలంలోని లోతర్యతాండలో ఏర్పాటు చేసిన బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద 4జీ సేవలను డీజీఎం జగన్ ప్రారంభించారు. జిల్లాలోని 62 టవర్ల నుంచి 4జీ సేవలు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. మారుమూల గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో పెంబి ఎఫ్ఆర్‌వో రమేశ్‌రావు, బీఎస్ఎన్ఎల్ ఏజీఎం శర్మణ్, రాంసుధీర్, బాబురావు, ఎస్డీఈ రమ్యజ్యోతి, జేటీవో సతీశ్, చంటి, మహేందర్ తదితరులు ఉన్నారు.

'సర్వే చేసి ఖాళీ చేయించాలి '

ఖానాపూర్: పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సర్వేను సమగ్రంగా నిర్వహించి అనర్హులను ఇళ్లు ఖాళీ చేయించాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్, బహుజన కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి పసుపుల వెంకన్న డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఇళ్లు రాని బాధితులతో కలిసి తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఇళ్లల్లో ఉంటున్న వారి నుంచి సెల్ఫ్ అఫిడవిట్ తీసుకుని ఆధార్ కార్డు ద్వారా సర్వే చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, ఇళ్ల సాధన సమితి నాయకులు తోట రాధ, జాఫర్, కల్పన, కమల, మాజిద్, పద్మ, సురేష్, షాదుల్లా, తదితరులు ఉన్నారు.

పార్వతీపరమేశ్వరుల కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో శనివారం దుర్గాదేవి మండపం వద్ద వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఆది దంపతులు శివ-పార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. గ్రామస్తులు తరలివచ్చి కల్యాణం తిలకించారు.

'ఘటనపై విచారణ చేయాలి'

ఖానాపూర్: ఖానాపూర్, కడెం మండలాల రైతుల జీవనాధారం అయిన సదర్మాట్ గేటు కొట్టుకుపోయిన ఘటనపై ఉన్నత స్థాయి విచారణ చేయాలని రైతు నాయకుడు గాడ్పు రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. బాధ్యులను గుర్తించి భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూడాలని అధికారులను కోరారు.

యువకుడికి సన్మానం

కడెం: మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామానికి చెందిన భుక్యా యమున-కిషన్ దంపతుల కుమారుడు శశికుమార్ గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ కనబర్చి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యాడు. శనివారం గ్రామంలో బంజార సంఘం నాయకులు శశికుమార్‌ను శాలువాతో సన్మానించారు. హపవత్ రాజేందర్, రాజేశ్‌నాయక్, సురేశ్ నాయక్, తిరుపతి, రాజేశ్, దేవేందర్, తదితరులు ఉన్నారు.


శశికుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

కుల నిర్మూలనకు కృషి చేద్దాం



అవగాహన కల్పిస్తున్న బక్కన్న

లోకేశ్వరం: జ్యోతిబా పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని టీయూసీఐ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బక్కన్న అన్నారు. శనివారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ సమీపంలోని శివాజీ బీడీ ప్యాకింగ్ సెంటర్ వద్ద బీడీ ఫ్యాక్టరీలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కులము ఆచరణాత్మక కార్యక్రమంపై అవగాహన కల్పించారు. బక్కన్న మాట్లాడుతూ కులం, అంటరానితనం నిర్మూలన కోసం జ్యోతిబా పూలే సత్యశోధక్ సమాజ్ సంస్థను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో కుల నిర్మూలన, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు పాల్గొన్నారు.